# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.22.10.2025.

**పోలీసు సిబ్బందిలో మానసిక మరియు శారీరక ఉత్సాహాన్ని పెంపొందించడానికి స్పోర్ట్స్ కిట్స్ లను అంధజేసిన నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు**

క్రీడలు ఆడటం వలన క్రమశిక్షణ వస్తుందని, ప్రతి మనిషి దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామం తప్పనిసరని, తద్వారా శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉంటారని, పోలీసులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు వారి కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని మనసు సక్రమంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందిచవచ్చనే సదుద్దేశంతో నగర పోలీసు కమిషనర్ గారు క్రీడలలో పాల్గొనేందుకు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు సిబ్బందిని ఉత్సాహ పరచడానికి పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.65,000/- నగదుతో రెండు వాలీబాల్ కిట్స్ లను, రెండు క్రికెట్ కిట్స్ లను, నాలుగు ఫుట్ బాల్స్ మరియు బ్యాట్మింటన్ కిట్ లను కొనుగోలు చేయించడం జరిగింది.

ఈ క్రమంలో ఈ రోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు సదరు కిట్స్ లను పోలీసు సిబ్బందికి అంధించడం జరిగింది.

ఈ సంధర్బంగా పోలీసు కమిషనర్ గారు మాట్లాడుతూ.... నిత్యం పని ఒత్తిడి తో పోలీసులు బిజీగా ఉండటం వలన శారీరక, మానసిక శ్రమ ఒత్తిడి మనపై అధికంగా ఉంటుంది, ప్రతిరోజూ వ్యాయామం చేస్తున్నా... క్రీడలు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయి, పోలీసు శాఖలో ఫిజికల్ ఫిటనెస్ ఎంతో అవసరం, వ్యాయామం, క్రీడలు... పోలీసుల్లో మరింత ఉత్తేజాన్ని నింపుతాయి, క్రీడలతో మనకి తెలియకుండానే మనసికంగా ధృడత్వాన్ని పొందుతాం, ప్రజల్లో పోలీసులపై అంచనాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి, అంధరూ వ్యాయామం మరియు క్రీడల్లో పాల్గొని ఫిజికల్ ఫిటనెస్ పెంచుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ఏ.సి.పి.లు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి గారు, శ్రీ కృష్ణం రాజు గారు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *